GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం - అక్టోబర్ 18- 2023 - పేజీలు - 3



# కేసీఆర్ ఉన్నంత కాలం దళితబంధు ఉంటది

- నాకంటే హరీశ్‌రావు ఎంతో డెవలప్ చేసిండు
- మోదీ రాష్ట్రంలో కూడా ఇవ్వనిది తెలంగాణలో ఇస్తున్నాం
- చింతమడకలో చిన్నప్పటి దోస్తుల యాది..
- చేనేత కార్మికులను కాపాడుకోవడం కోసమే..

**టీ మీడియా, అక్టోబర్ 17,రాజన్న సిరిసిల్ల /మెదక్ బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. గులాబీ బాస్, తెలంగాణ సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించి.. రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే హుస్నాబాద్, జనగామ, భువనగిరి, రాజన్న సిరిసిల్ల నియోజకవర్గాల్లో సభలు నిర్వహించారు. సిరిసిల్లలో బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్, బీజేపీలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించారు. ఆ పార్టీలను నమ్మొద్దని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ ను గెలిపించాలన్నారు అందరూ కేటీఆర్ ను మరోసారి దీవించండి" అని సీఎం కేసీఆర్ కోరారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో మంగళవారం రాత్రి ప్రజా ఆశీర్వాద సభలో హుషారుగా ప్రసంగించారు. 'తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు పెంచిన గడ్డ నా సిద్దిపేట గడ్డ అని సీఎం కేసీఆర్ అన్నారు. సిద్దిపేటకు భారీగా తరలివచ్చిన ఆత్మీయులైన సిద్దిపేట అన్నదమ్ముళ్లు, అక్కాచెల్లెల్లకు హృదయపూర్వక నమస్కారాలు. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ. ఈ మాట అన్నది సాక్షాత్తు శ్రీరామచంద్రుడు. జన్మభూమిని మించిన స్వర్గం లేదు. సిద్దిపేట పేరు విన్నా.. సిద్దిపేట భూమికి వచ్చినా.. సిద్దిపేట నా మనసులో కలిగే భావన ఇది. ఈ సిద్దిపేట గడ్డ నన్ను సాదింది. చదువు చెప్పింది. నాకు రాజకీయ జన్మనిచ్చింది. నన్ను నాయకున్ని చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు పెంచిన గడ్డ నా గడ్డ అని గర్వంగా మనవి చేసుకుంటున్నా. నన్ను ఇంత వాడిని చేసిన నా మతృభూమికి , మీ అందరికీ శిరస్సు వంచి నమస్సులు తెలియజేస్తున్న. నాకు ఇంత ఇచ్చిన ఈ గడ్డకు ఏమిచ్చినా నా రుణం తీర్చుకోలేనిది.

### నాకు డిపాజిట్ కట్టే తోర్నాల చంద్రారెడ్డి బావ ఎక్కడ ఉన్నడో..

నన్నుప్రతిసారి విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఈ జన్మలో ఏమిచ్చినా తీర్చుకోలేనని మనవి చేస్తున్నా. ఈ సభలో నాతో కలిసి పని చేసిన మిత్రులు, సహచరులు వందలాది మంది ఉన్నారు. అనేక జ్ఞాపకాలు, ఎంతో మంది ఆత్మీయులు ఉన్నారు. కొండంరాజ్‌పల్లి మాదన్న ఎక్కడ ఉన్నడో.. మా నవాబ్ సాబ్ ఎక్కడ ఉన్నాడో. నాకు డిపాజిట్ కట్టే తోర్నాల చంద్రారెడ్డి బావ ఎక్కడ ఉన్నడో. ఇలా అనేక మంది అనేక మంది ప్రతి గ్రామంలో వంద, మూడు వందల పేర్లు పెట్టి పిలిచేంత అభిమానం కలిగిన గడ్డ సిద్దిపేట గడ్డ. ఆనాడు అంత అద్భుతమైన పద్ధతిలో ఈ గడ్డను ముందుకు తీసుకెళ్లేందుకు చాలా తిప్పలు పడ్డాం. ఒక సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటే.. దామోదర్‌రావు, ఎంపీకి రంగనాయక్ సాగర్ నుంచి హెలికాప్టర్ నుంచి చూపించాను. సిద్దిపేటలో మంచినీళ్ల కరువు వస్తే వార్డుకో ట్యాంకు పెట్టి.. మిత్రులను వెంటేసుకొని బయలుదేరాం. సాయంత్రం వరకు ప్రయత్నం చేసి వంద బోర్లు వేస్తే నీళ్లు రాలే. ఒక్కొక్కటి జ్ఞాపకం చేసుకుంటే బాధేస్తుంది. మంచినీళ్ల కోసం సిద్దిపేట పడ్డ తిప్పలు. లోయర్ మానేరు నుంచి నీళ్లు తెచ్చుకొని జలజాతర చేసుకున్నాం. ఈ రోజు మిషన్ భగరీథ తెలంగాణ మొత్తం అమలవుతుందంటే.. సిద్దిపేట మంచినీళ్ల పథకమే దానికి పునాది. ఇక్కడి అనుభవమే అక్కడిదాకా.. బ్రహ్మాండంగా పని చేసింది' అన్నారు.

### చింతమడక యాది..

చింతమడకలో నా చిన్నప్పుడు, నా పసికూనగా ఉన్న టైమ్‌లో, మా అమ్మ ఆరోగ్యం దెబ్బతింటే ఓ ముదిరాజుల తల్లి నాకు చనుబాలు ఇచ్చి సాదింది. నేను పాదయాత్ర చేయని గ్రామము లేదు, వెళ్లని గ్రామం లేదు. ప్రతి చోటుతో నాకు పరిచయం ఉంది. ఊరూరా తిరిగిన పరిస్థితులున్నాయి. ఎలా ఉన్న సిద్దిపేటను ఇప్పుడు ఎట్లా చేసినమో చూడాలి. మీ అందరి దయ, సిద్దిపేట మంచినీళ్ల పథకమే మిషన్ భగీరథకు స్ఫూర్తిదాయకం.

### హరీశ్‌రావు మీద ఓ జోకు ఉన్నది..

హరీశ్‌రావు మీద మన ఎమ్మెల్యేల్లో, మన మంత్రులలో ఒక జోక్? ఉన్నది. హరీశ్‌రావు అటు తిరుగుతడు, ఇటు తిరుగుతడు.. ఏడ గింతంత పెండ కనబడ్డా అది తీసి తట్టల వేసుకుంటడు.. అని చమత్కరిస్తూనే.. హరీశ్రావు కొంచెం కూడా నిధులు పోనియ్యడని అనుకుంటరు. సిద్దపేటకు గోదావరి జలాలు వచ్చినయ్?. చెక్? డ్యాములన్నీ మంచిగ చేసుకున్నం. ఐటీ హబ్ తీసుకొచ్చినం.. ఇంకా ఎన్నో రకాల అభివృద్ధి చేసుకున్నం. ఎక్కడ చూసినా పొలాలు, 24 గంటల కరెంటు ఇస్తున్నం..

### ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తం..

సిద్దిపేటలో అన్ని రకాల అభివృద్ధి చేసుకుంటున్నం. సంక్షేమం పరంగా కూడా ఇంకా ముందుకు పోతున్నం. ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు తప్పకుండా ఇస్తం. హరీశ్‌రావును లక్షకు పైగా మెజారిటీతో గెలుపించుకోవాలి. త్వరలోనే సిద్దిపేట వజ్రపు తునకలా తయారవుతుంది.

### కేసీఆర్ బతికి ఉన్నంతకాలం దళిత బంధు ఆగదు..

నేను బతికి ఉన్నంత వరకు దళిత బంధు ఆగదు.. ప్రతి దళిత కుటుంబం తమ సొంతకాళ్లపై నిలబడడమే నా లక్ష్యం అంటూ సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. సిద్దిపేటలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో తాను పుట్టి, పెరిగిన స్మృతులను యాది చేసుకుంటూనే.. తనతో పాటు కలిసి పెరిగిన దోస్తుల గురించి ప్రస్తావించారు. సిద్దిపేట తనకు ఎంతో

మిగతా 2లో...

# తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్

-నేటి నుంచే రాహుల్, ప్రియాంక బస్సు యాత్ర

- తొలిరోజుములుగు, భూపాలపల్లిలో పర్యటన



**టీ మీడియా, అక్టోబర్ 17,ములుగుబ్యూరో:** తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ షూరూ చేస్తోంది. దానిలో భాగంగా రేపటి నుంచి బస్సు యాత్ర మొదలుపెట్టనుంది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ బస్సు యాత్రను ప్రారంభిఒచనున్నారు. ముందుగా.. ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయంలో రాహుల్, ప్రియాంక ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అక్కడినుంచి బస్సు యాత్రను స్టార్ట్ చేయనున్నారు. ఇక.. మూడు రోజుల పాటు తెలంగాణలో బస్సు యాత్ర నిర్వహించనున్న రాహుల్, ప్రియాంక.. రైతులు, మహిళలు, నిరుద్యోగులతో సమావేశమవుతారు. అలాగే.. పలుచోట్ల బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.

షెడ్యూల్ ఇలా..

**18న ములుగు, భూపాలపల్లిలో పర్యటన**

**19న రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్‌లో యాత్ర**

**20న నిజామాబాద్ జిల్లాలో రాహుల్ బస్సు యాత్ర**

**ఆర్మూరులో పసుపు రైతులతో భేటీ కానున్న రాహుల్..**

బస్సుయాత్రలో భాగంగా.. రేపు ములుగు, భూపాలపల్లిలో పర్యటించడంతోపాటు ములుగు బహిరంగ సభలో ప్రసంగిస్తారు రాహుల్‌గాంధీ. 19న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్ పట్టణంలో ప్రచారం నిర్వహించనున్నారు. సింగరేణి, ఎన్టీపీసీ వర్కర్స్ యూనియర్ నేతలతో భేటీ కానున్నారు. ఆపై.. పెద్దపల్లి బహిరంగ సభలో పాల్గొననున్నారు రాహుల్‌గాంధీ. మరోవైపు20న నిజామాబాద్ జిల్లాలో రాహుల్‌గాంధీ బస్సు యాత్ర కొనసాగించనున్నారు. దానిలో భాగంగా.. బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ పట్టణాల్లో పర్యటిస్తారు. బోధన్‌లో బీడి కార్మికులు, గల్ఫ్ వర్కర్స్ కుటుంబాలతో భేటీ అవుతారు. అలాగే.. నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించనున్నారు. ఆ తర్వాత.. సాయంత్రం నాలుగు గంటలకు ఆర్మూరులో పసుపు రైతులతో భేటీ కావడంతోపాటు బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇక.. ఆయా పర్యటనల సందర్భంగా పలు ప్రాంతాల్లో రాహుల్ పాదయాత్ర చేయనున్నారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు రాహుల్‌గాంధీ. కర్నాటకలో కాంగ్రెస్ ఖతం అవుతుందని బీజేపీ ప్రచారం చేయగా.. అక్కడ ఆ పార్టీయే ఓటమి పాలైందన్నారు. అందుకే.. కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయొద్దన్నారు రాహుల్‌గాంధీ.మొత్తంగా.. రాహుల్, ప్రియాంక పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. సభాస్థలం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు ములుగు ఎమ్మెల్యే సీతక్క. హెలీప్యాడ్‌తోపాటు బహిరంగ సభ ప్రాంతాన్ని సందర్శించారు పోలీసు ఉన్నతాధికారులు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### భారీ జనసమీకరణకు ప్లాన్..

అయితే, రాహుల్, ప్రియాంక పర్యటన నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ నెలకొంది. రాహుల్, ప్రియాంక బస్సు యాత్రలకు భారీగా జనసమీకరణకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. దీనికనుగుణంగా ఆయా నియోజకవర్గాల్లోని నేతలను రాష్ట్ర నేతలు అలర్ట్ చేశారు.

# వామపక్షాల పొత్తుతో కాంగ్రెస్‌లో ముసలం..

## సేవ్ కాంగ్రెస్, సేవ్ మిర్యాలగూడ పేరుతో ర్యాలీ

**టీ మీడియా, అక్టోబర్ 17,నల్గొండ :** జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి అనుచరుడు నల్లమోతు భాస్కర్ రావు 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలుపొంది బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో అప్పటి నుంచి ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలహీన పడింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నేత ఆర్.కృష్ణయ్యను బరిలో దింపినా కాంగ్రెస్ కు ఓటమి తప్పలేదవచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల నుంచి పీసీసీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా 18 దరఖాస్తులు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచే వచ్చాయి. ఇక్కడ ప్రధానంగా సీనియర్ నేత జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా ఉన్న బత్తుల లక్ష్మారెడ్డి టికెట్ కోసం పోటీ పడుతున్నారు. గత మున్సిపల్ ఎన్నికలకు ముందు అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీఎల్ఆర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. బీఎల్ఆర్ రాకతో మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టిపోటీ ఇచ్చింది. ఇద్దరు ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల అండదండలు ఉండడంతో తక్కువ కాలంలోనే బలమైన నేతగా బీఎల్ఆర్ ఎదిగారు. .ఈ నేపథ్యంలోనే వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా మిర్యాలగూడను చేజిక్కించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు కామ్రేడ్ల పొత్తు చిచ్చు పెట్టింది. పొత్తులలో భాగంగా సీపీఎం, సీపీఐలు ప్రధానంగా నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, మునుగోడు స్థానాలను అడుగుతున్నాయి. మిర్యాలగూడలో సీపీఎం తరపున మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పోటీకి దిగాలని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి జూలకంటి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం, అలాగే సిమెంట్, రైస్ ఇండస్ట్రీస్ ఎక్కువగా ఉండటంతో ఆ కార్మికుల ఓట్లు కలిసొస్తాయని సీపీఎం భావిస్తోంది.మరోవైపు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మొదటి అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. వామపక్షాల పొత్తులో భాగంగా సీపీఎంకు ఈ సీటును కేటాయించే అంశంపై జాతీయ నాయకుల మధ్య చర్చలు జరిగుతున్నాయి. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ మేరకు ఒకే కుటుంబానికి రెండు టికెట్ ఇవ్వడం కుదరకపోవడంతో నాగర్జున సాగర్ నుంచి జానారెడ్డి తనయుడు జై వీర్ రెడ్డికి మాత్రమే కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. ఇక్కడ బిఎల్ఆర్‌కు చెక్ పెట్టేందుకే జానారెడ్డి ఈ స్థానాన్ని సీపీఎంకు ఇచ్చేందుకు కూడా ఆయన సుముఖంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోందికాంగ్రెస్ కు గెలుపు అవకాశాలు ఉన్నందున తమకే టికెట్ కేటాయించాలన్నది కాంగ్రెస్ వర్గాల డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సేవ్ కాంగ్రెస్, సేవ్ మిర్యాలగూడ పేరుతో దామరచర్ల మండలం రాళ్లవాగు తండా నుంచి మిర్యాలగూడ వరకు బీఎల్ఆర్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో కార్యకర్తలలో నెలకొన్న ప్రలోభలను తొలగించేందుకే ఈ ర్యాలీ నిర్వహించామని బిఎల్ఆర్ చెప్పుకొచ్చారు. మిర్యాలగూడలో కాంగ్రెస్ బలంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని,



మిర్యాలగూడ టికెట్ ను కాంగ్రెస్ కేటాయించాలని నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రోజుల నుంచి సిపిఎం పార్టీకి టికెట్ కేటాయిస్తున్నారని జరుగుతున్న ప్రచారాన్ని అపోహలను తొలగించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు.ఇక గత ఎన్నికల్లో సీపీఎం పార్టీకి కేవలం 11,000 ఓట్లు మాత్రమే వచ్చాయని కాంగ్రెస్ నేతల వాదన. కాంగ్రెస్ పార్టీకి కాకుండా సీపీఎంకు ఈ స్థానాన్ని కేటాయిస్తే వచ్చే ఎన్నికల్లో పనిచేసే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. అవసరమైతే పార్టీ మార్పుపై కూడా ఆలోచిస్తామంటున్నారు నేతలు. మొత్తానికి మిర్యాలగూడ కాంగ్రెస్ లో పొత్తుల చిచ్చు ఎటు దారితీస్తుందోనని క్యాడర్ ఆందోళన చెందుతోంది.

## రాష్ట్రపతి చేతులమీదుగా....

## జాతీయ అవార్డు అందుకున్న అల్లు అర్జున్

- 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం

**టీ మీడియా, అక్టోబర్ 17,ఢిల్లీ :** ఢిల్లీలో 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. పుష్ప చిత్రానికి గాను జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన అల్లు అర్జున్... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం అందుకున్నారు. 'ఉప్పెన'కి బుచ్చిబాబు, 'పుష్ప' సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, 'ఆర్ఆర్ఆర్' సినిమాకుగాను నేపథ్య సంగీతానికి కీరవాణి, కొరియోగ్రఫీకి ప్రేమ్ రక్షిత్, స్పెషల్ ఎఫెక్ట్స్‌కి శ్రీనివాస్ మోహన్, ప్లే బ్యాక్ సింగర్ కాలభైరవ, స్టంట్ కొరియోగ్రఫీకి కింగ్ సోలమన్ అవార్డులు అందుకున్నారు. అలానే 'కొండపొలం' పాటకు చంద్రబోస్ కూడా జాతీయ అవార్డులు అందుకున్నారు.



## ఇండియన్ స్పేస్ స్టేషన్ కోసం రూట్ మ్యాప్ సిద్ధం

-సైంటిస్టులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం..

**టీ మీడియా, అక్టోబర్ 17,ఢిల్లీ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చారిత్రాత్మక ప్రాజెక్ట్ గగన్‌యాన్ మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ



ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష నౌక మిషన్ కోసం మానవరహిత అంతరిక్ష ప్రయోగ పరీక్ష నౌకను (టీవీ-డీ1 టెస్ట్ ఫ్లయిట్) అక్టోబర్ 21వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య కాలంలో శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సోమవారం ప్రకటించింది. టెస్ట్ మాడ్యూల్‌కు సంబంధించిన ఫోటోలను కూడా ఇస్రో పంచుకుంది. గగన్‌యాన్ మిషన్ సన్నాహాలను ఇప్పటికే విజయవంతంగా పూర్తిచేసిన ఇస్రో.. కీలక మిషన్‌కు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో గగన్‌యాన్ మిషన్ సంసిద్ధతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమీక్షించి పలు సూచనలు చేశారు.భారతదేశ గగన్‌యాన్ మిషన్ పురోగతిని అంచనా వేయడానికి.. భారతదేశ అంతరిక్ష పరిశోధన ప్రయత్నాల భవిష్యత్తును నిర్ధారించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. అంతరిక్ష శాఖ గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన అన్ని వివరాలను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ఆరాతీశారు. ఇందులో మానవ-రేటెడ్ ప్రయోగ వాహనాలు, సిస్టమ్ అర్హత వంటి వివిధ సాంకేతికతలు ఉన్నాయి. హ్యూమన్ రేటెడ్ లాంచ్ వెహికల్ 3 అన్‌క్రూడ్ మిషన్‌లతో సహా దాదాపు 20 ప్రధాన పరీక్షలను ప్రణాళికలతో నిర్వహించనున్నారు. క్రూ ఎస్కేప్ సిస్టమ్ టెస్ట్ వెహికల్ మొదటి ప్రయోగం అక్టోబర్ 21న నిర్వహించనున్నారు. ఈ సమావేశం మిషన్ సంసిద్ధతను అంచనా వేయనుంది. 2025లో దాని ప్రయోగాన్ని ధృవీకరించనుంది.ఇటీవలి చంద్రయాన్-3, ఆదిత్య %ూ%1 మిషన్‌లతో సహా భారత అంతరిక్ష కార్యక్రమాలు విజయవంతమైన నేపథ్యంలో 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష స్టేషన్' ఏర్పాటుతో సహా కొత్త, ప్రతిష్టాత్మకమైన లక్ష్యాలను భారతదేశం ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధానమంత్రి మోదీ శాస్త్రవేత్తలను ఆదేశించారు. 2040 నాటికి చంద్రునిపైకి మొదటి భారతీయుడిని పంపడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మిషన్లను భారత్ శుక్రుడు, అంగారక గ్రహంపైకి చేపట్టనుంది. ఈ విజన్‌ని గ్రహించేందుకు అంతరిక్ష శాఖ చంద్రుని అన్వేషణ కోసం రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇది చంద్రయాన్ మిషన్ల శ్రేణిని, నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికల్ అభివృద్ధి, కొత్త లాంచ్ ప్యాడ్ నిర్మాణం, మానవ-కేంద్రీకృత ప్రయోగశాలలు, అనుబంధ సాంకేతికతలను కలిగి ఉంటుంది.వీనస్ ఆర్బిటర్ మిషన్, మార్స్ ల్యాండర్‌తో కూడిన అంతర్ గ్రహ మిషన్ల కోసం కృషి చేయాలని భారతీయ శాస్త్రవేత్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారతదేశ సామర్థ్యాలపై ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతరిక్ష పరిశోధనలో కొత్త శిఖరాలను అధిరోహించడానికి, దేశం నిబద్ధతను మరోసారి నొక్కిచెప్పారు.

# నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం

## -టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 17,హైదరాబాద్:** తెలంగాణలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హుజూరాబాద్, మునుగోడు ఉపఎన్నికలను దేశ ప్రజలంతా చూశారని, అక్కడ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వైన్స్ దుకాణాల్లో ప్రతి నెల రూ.60 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవని, కానీ మునుగోడు ఉప ఎన్నిక సమయంలో 20 రోజుల్లోనే రూ.300 కోట్ల విక్రయాలు జరిగాయని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్ మందు పంచలేదు, పైసలూ ఇవ్వలేదన్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, మద్యం పోయకుండా ముందుకు సాగుదామని తాను కేసీఆర్‌కు సవాల్ చేశానని, ఆయనను అమరవీరుల స్థూపం వద్దకు రావాలని చెప్పానని అన్నారు. మంచి సంప్రదాయాన్ని అందిద్దామనే ఉద్దేశ్యంతో ఆయనను అమరవీరుల స్థూపం వద్దకు ఆహ్వానిస్తే ఆయన రాలేదన్నారు. తాను అమరవీరుల స్థూపం వద్దకు వెళ్తానంటే పోలీసులు తనను నిర్బంధించారన్నారు. ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందా? అన్నది నిరూపించాలన్నారు. కేసీఆర్ మాయ చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ నమ్ముకున్నది ప్రజలను కాదని మద్యాన్ని, డబ్బును నమ్ముకున్నారన్నారు. కాబట్టి నిరుద్యోగులే కథానాయకులై, మీరు కదనరంగంలోకి దిగి, మీరే ఇందిరమ్మ రాజ్యం తీసుకు రావాలన్నారు. ఆ తర్వాత ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీలు వైఫల్యం చెందినప్పుడు ఓయు, కేయు విద్యార్థులు రంగంలోకి దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ శక్తిని తక్కువగా అంచనా వేయవద్దన్నారు. అందుకే ఈ 45 రోజులు ప్రతి నిరుద్యోగి ముందుకు రావాలన్నారు.

# చంద్రబాబుకు మలాఖత్‌ల కుదింపు ప్రభుత్వ కుట్రే

## -జైళ్ల శాఖ డిఐజికి టీడీపీ నేతల వినతి పత్రం



**టీ మీడియా, అక్టోబర్ 17,రాజమహేంద్రవరం:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు లీగల్ ములాఖత్‌లను కుదించడంపై టీడీపీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబు తన కేసుల్లో సరైన విధంగా న్యాయ పోరాటం చేయకుండా చూడడం కోసమే ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి లీగల్ ములాఖత్‌పై ఆంక్షలు పెట్టిందని పార్టీ నేతలు ఆరోపించారు. 39 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబును రోజూ రెండు సార్లు తన అడ్వకేట్లు కలుస్తున్నారు. అయితే నిన్నటి నుంచి రోజుకు ఒక్క సారి మాత్రమే ములాఖత్ ఉంటుందని అధికారుల తేల్చి చెప్పారు. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారని.. వీటిపై పోరాటం కోసం ఆయన నిత్యం న్యాయవాదులతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని నేతలు చెప్పారు. అయితే ప్రభుత్వం లీగల్ ములాఖత్ లను తగ్గించడం ద్వారా లీగల్ ఫైట్ లో చంద్రబాబు ముందుకు వెళ్లకుండా చూడాలన్న కుట్ర చేసిందని నేతలు ఆరోపించారు. లీగల్ ములాఖత్ ల విషయంలో ఆంక్షలు తొలగించి... రోజుకు రెండు సార్లు ములాఖత్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన టీడీపీ ముఖ్యనేతలు, ఇంచార్జ్ లు మంగళవారం జైళ్ల శాఖ డిఐజి రవి కిరణ్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. చంద్రబాబు భద్రత, కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ నివేదిక ఇవ్వకపోవడం వంటి అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిఐజి కోరారు. పార్టీ నేతలు నిమ్మకాలయ చినరాజప్ప, జవహర్, బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, ఎస్విఎస్ఎన్ వర్మ, బొడ్డు వెంకట రమణ చౌదరి, మద్దిపాటి వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్‌కు భారీ షాక్

### – ఓదెల జడ్పీటీసీ రాజీనామా

టీ మీడియా, అక్టోబర్ 17, పెద్దపల్లి బ్యూరో : పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఓదెల జడ్పీటీసీ సభ్యుడు గంట రాములు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్‌ను గంట రాములు ఆశించారు. టికెట్ దక్కకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో గంట రాములు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్యాయం, ఆత్మగౌరవం లేని చోట ఉండేది లేదన్నారు. పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి రూ. 50,000లు తీసుకున్నారని ఆరోపించారు. తమకు 80 మందికి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు.. మాతో మాట్లాడలేదు. తెలంగాణ బీసీలకు కనీసం గౌరవం లేదని మండిపడ్డారు. తుమ్మల నాగేశ్వర్ రావు రెండుసార్లు ఓడితే గొప్పనాయకుడు ఎలా అయ్యారు..? రెండుసార్లు ఓడిన పొన్నాల సిగ్గులేదనే మాటలు పడాలా..? అని గంట రాములు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం లేదు.. రాబోయే రోజుల్లో తమ కార్యాచరణను ప్రకటిస్తాం. అన్యాయం జరిగిన చోట ఆత్మగౌరవం లేని చోట ఉండేది లేదు. రేపు మరింత ముఖ్యులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేస్తానని గంట రాములు ప్రకటించారు.

## ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి

టీ మీడియా, అక్టోబర్ 17,బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. బండిపొరా అటవీ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పుల్లో ఓ మావోయిస్టు చనిపోయాడు. బండిపొరా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఇరుపక్షాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని బస్తర్ ఐజీ పీ సుందర్రాజ్ తెలిపారు. ఘటనా స్థలంలో ఏకే-47 రైఫిల్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నదని వెల్లడించారు. మృతుడిని గుర్తించాల్సి ఉందన్నారు.

## స్వలింగ సంపర్కులపై వివక్ష చూపకూడదు

### - సీజేఐ డీవై చంద్రచూడ్



**టీ మీడియా, అక్టోబర్ 17, న్యూఢిల్లీ:** స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం తీర్పును వెలువరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ధర్మాసనంలో చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, ఎస్ రవీంద్ర భట్, హిమా కోహ్లీ, పీఎస్ నర్సింహా ఉన్నారు. సీజే చంద్రచూడ్ ఇవాళ కోర్టులో తీర్పును చదివారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కౌల్, జస్టిస్ భట్, జస్టిస్ పీఎస్ నర్సింహాతో పాటు తాను కూడా తీర్పును వెలువరించనున్నట్లు చెప్పారు.%వీ% స్వలింగ సంపర్కుల వివాహాన్ని ప్రాథమికంగా గుర్తించలేమని సీజే చంద్రచూడ్ తెలిపారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. హెూమోసెక్స్ లేదా విచిత్ర వైఖరి కేవలం పట్టణ విధానం కాదు అని, సమాజంలో అది కేవలం ఉన్నత వర్గాలకు చెందినది మాత్రమే కాదు అని సీజే అన్నారు. స్వలింగ వివాహాలపై కోర్టు చట్టాన్ని రూపొందించలేదన్నారు. పెళ్లి అనేది స్థిరమైన, మార్పులేని వ్యవస్థ అన్న భావన కరెక్టు కాదు అని, ఒకవేళ ప్రత్యేక మ్యారేజ్ చట్టాన్ని కొట్టివేస్తే, అప్పుడు దేశం స్వాతంత్ర్యానికి కంటే ముందు రోజుల్లోకి వెళ్తుందన్నారు. కేవలం పార్లమెంట్ ద్వారానే స్పెషల్ మ్యారేజ్ యాక్టులో మార్పులు చేయాలని సీజే సూచించారు. శాసన వ్యవహారాల్లోకి కోర్టు జోక్యం చేసుకోదు అని చంద్రచూడ్ తెలిపారు. లైంగిక ప్రవృత్తి ఆధారంగా వివక్ష ప్రదర్శించడం సరికాదు అని సీజే అన్నారు. పెళ్లి చేసుకున్న ఆడ-మగ జంట మాత్రమే పిల్లలకు స్థిరత్వాన్ని ఇవ్వగలదన్న ఆధారాలు ఎక్కడా లేవన్నారు. స్త్రీ-పురుష జంటలకు కల్పించే సేవల్ని .. స్వలింగ సంపర్కులకు ఇవ్వకపోవడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందని సీజే అన్నారు. దత్తత హక్కులకు ఎల్జీబీటీ జంటలకు కల్పించకపోవడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించినట్లు అవుతుందని సీజే తెలిపారు. లైంగిక ప్రవృత్తి ఆధారంగా స్వలింగ జంటల పట్ల వివక్ష చూపడం కరెక్టు కాదు అని, ఆయా వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సీజే తన తీర్పులో పేర్కొన్నారు.

## మనస్తాపంతో ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య..

### -విధులు బహిష్కరించిన కార్మికులు




**టీ మీడియా, అక్టోబర్ 17,హైదరాబాద్ :** ఎల్బీనగర్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. మనస్తాపంతో ఆర్టీసీ కండక్టర్ గంజి శ్రీవిద్య ఆత్మహత్యకు పాల్పడింది. బండ్లగూడ డిపోలో 12 సంవత్సరాల నుంచి ఆర్టీసీ కండక్టర్‌గా శ్రీవిద్య పని చేస్తోంది. ఈనెల 12న ఆమె సస్పెన్షన్ గురైంది. మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది శ్రీవిద్య. బీపీ మాత్రలు ఎక్కువ మోతాదులో తీసుకోవడం స్పృహ కోల్పోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శ్రీ విద్య చనిపోయింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎల్బీనగర్ పోలీసులు.మరోవైపు బండ్లగూడ ఆర్టీసీ డిపో వద్ద విధులు బహిష్కరించి ఆర్టీసీ కార్మికులు ఆందోళనకు దిగారు. శ్రీవిద్య చావుకు కారణం డిపోలోని అసిస్టెంట్ మేనేజర్ శాలినీ అని ఆరోపిస్తూ ఆందోళనకి దిగారు. రాఖీ పండుగ రోజు కూడా సెలవు ఇవ్వకుండా ఎక్కువ గంటలు పని చేయించారని, అదేవిధంగా రాత్రి సమయంలో కూడా డ్యూటీలు వేస్తుందంటూ ఆరోపిస్తున్నారు. వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తూ డిపో ముందు బైఠాయించారు ఆర్టీసీ కార్మికులు.

## బీసీలను అణగదొక్కుతూ వస్తున్నారు

### - కె ఏ నరసింహులు



**టీ మీడియా, అక్టోబర్ 17, జన్నారం:** బీసీలను రాజకీయ ఆర్థిక సాంఘిక రంగాల్లో అణగదుకుతూ వస్తున్నారని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కె ఏ నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన సమయంలోనే చట్టసభల్లో అసెంబ్లీ పార్లమెంటులలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించవలసిన అగ్ర నాయకులైన అప్పటి నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ లాల్ బహుదూర్ శాస్త్రి మొరార్జీ దేశాయ్ తమ అధికార లాలసత్వంతో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించి బీసీల మధ్య అగ్రవర్ణ కులాల మధ్యనే రాజకీయ పోటీ ఉండాలని భావించి బిసి కులాల వారికి రాజకీయ అధికారం దక్కకుండా చూసుకున్నారు అని తెలుపుతూ.. బీసీలను రాజకీయ ఆర్థిక సాంఘిక రంగాలలో అనగా తొక్కుతూ వస్తున్నారని ఇప్పుడు బీసీ కులాల సమాజం చైతన్యవంతమైనదని తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. బీసీ కులాల వారు రిజర్వేషన్ల ద్వారా చట్టసభలు అడుగుపెట్టలేక పోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అధినాయకులే అని తెలుపరు. 2024 లోక్సభ ఎన్నికలలోగా చట్టసభలైన అసెంబ్లీ పార్లమెంటులలో బీసీ కులాల వారికి రిజర్వేషన్లు ఏర్పరిచిన యెడల అనగారిన బీసీ కులాల భారతదేశ ప్రజలు ఓపిక పట్టే స్థితిలో లేరని ఈ విధంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడార్ల నరసయ్య, అదేపు లక్ష్మీనారాయణ ,కోడూరు చంద్రయ్య, మూల భాస్కర్ గౌడ్, సత్తన్న, కోడి జుట్టు రాజన్న, శ్రీరాముల గంగాధర్, కుంట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేతి లోకి మరో బిఆర్ఎస్ ఎమ్మెల్యే

### -బీఆర్ఎస్‌కు రాథోడ్ బాపురావు గుడ్‌బై



**టీ మీడియా, అక్టోబర్ 17,హైదరాబాద్:** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాథోడ్ బాపురావు కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకోనున్నారు.హైదరాబాదులోని గాంధీభవన్ లో పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని కలిసి చర్చలు జరిపారు.. . బిఆర్ఎస్ పార్టీ నుండి రెండుసార్లు బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తనను కాదని నేరేడిగొండ జడ్పిటిసి అనిల్ జాదవ్ కు బి ఫారం ఇవ్వడం పట్ల ఆయన అసంతృప్తి తో ఉన్నట్టు తెలిసింది.గతంలోకేటీఆర్పిలిపించి సముదాయించినప్పటి కీటికెట్ ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేకపోయారు.. తన క్యాడర్ తో సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్ పార్టీ లోకి చేరే విషయంపై నిర్ణయం తీసుకున్నారు.ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ లో రేవంత్ రెడ్డి ని కలిసి పార్టీ చేరికపై మంతనాలు జరిపారు.. . బోథ్ ఎమ్మెల్యే టికెట్ పై కాంగ్రెస్ పార్టీ హామీ లభించడంతో రేపు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం

## కేసీఆర్ ఉన్నంత కాలం దళితబంధు ఉంటది...

ఇచ్చిందని.. ఏమిచ్చి ఈ రుణం తీర్చుకోవాలో తెలియడం లేదన్నారు. తనకంటే హరీశ్‌రావు సిద్దిపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నాడని కేసీఆర్ కొనయాడారు.

చేనేత కార్మికులను కాపాడుకోవడం కోసమే..

పేదల కోసం, ఉపాధి కల్పన కోసం బతుకమ్మ చీరలు తీసుకొచ్చాం. బతుకమ్మ చీరలు కాలబెడుతున్నారు. చేనేత కార్మికులను కాపాడుకోవడం కోసం బతుకమ్మ చీరలు తీసుకొచ్చాం. రూ.5వేల పింఛన్ మోసం చేసే పద్ధతిలో ప్రకటించలేదు. సంవత్సరానికి కొంత పెంచుతాం. 3కోట్ల టన్నుల పంటలు పండించే తెలంగాణ బిడ్డలు సన్న బియ్యం తినడానికి సూపర్ ఫైన్ రైస్ ఇస్తాం. ఆపద మొక్కులు మొక్కే వాళ్ళు చాలామంది వస్తారు.ప్రధానమంత్రి రాష్ట్రంలో 24 గంటల కరెంట్ రాదు. తెలంగాణలో వస్తుంది. కరెంట్ మీటర్లు పెట్టాలంటున్నారు ప్రధాని మోదీ. హిందువులు, ముస్లింలు పంచాయతీ పెట్టాలని చాలామంది ఉన్నారు. అందరూ కేటీఆర్ ను మరోసారి దీవించండి" అని సీఎం కేసీఆర్ కోరారు.

### మంత్రి కేటీఆర్ కామెంట్స్..

కలలో కూడా ఊహించని సంక్షేమం రాష్ట్రంలో జరుగుతోంది. అందులో రాజన్న సిరిసిల్లలో జరుగుతోంది. కాళేశ్వరం జలాల ద్వారా బీడు భూములకు నీరు పారుతుంది. ఎర్రటి ఎండలో అప్పర్ మానేరు మత్తడి దూకుతుంది. నేతన్న ఆత్మహత్యలతో ఆనాడు ఉరిశాలగా ఉండేది. కేసీఆర్ సీఎం అయిన తర్వాత అభివృద్ధి జరుగుతోంది.

## జాలర్ల విడుదలకు చర్యలు తీసుకోండి

### - కేంద్రానికి స్టాలిన్ విజ్ఞప్తి



**టీ మీడియా, అక్టోబర్ 17, చెన్నై :** శ్రీలంక అరెస్టు చేసిన 27 మంది భారత జాలర్ల విడుదలకు దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. జాలర్ల పడవల విడుదలకు కూడా సహాయం చేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు స్టాలిన్ లేఖ రాసారు. తమిళ జాలర్లను శ్రీలంక అరెస్టు చేయడం, నిర్బంధించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి సంఘటనలు తమిళనాడు తీరం వెంబడి ఉన్న జాలర్లలో భయాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. వీరి ఏకైక జీవనోపాధి ప్రమాదంలో పడిందని తెలిపారు. నిర్బంధంలో ఉన్న జాలర్ల విడుదలకు శ్రీలంక ప్రభుత్వంతో తక్షణమే దౌత్యపరమైన చర్యలు ప్రారంభించాలని కోరారు. ఈ నెల 14న రెండు వేర్వేరు ఘటనల్లో తమిళనాడుకు చెందిన మొత్తం 27 మంది జాలర్లను శ్రీలంక నేవీ అరెస్టు చేయడంతోపాటు వారి నాలుగు బోట్లను కూడా స్వాధీనం చేసుకుంది.

## మంత్రి వేములను పరామర్శించిన కేటీఆర్



**టీ మీడియా, అక్టోబర్ 17, వేల్పూర్:** మాతృవియోగంతో బాధలో ఉన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పరామర్శించారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న మంత్రి కేటీఆర్. మంజులమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వేముల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ (77) ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో కన్నుమూసిన విషయం తెలిసిందే.

## బక్సర్‌లో పట్టాలు తప్పిన మరో రైలు



**టీ మీడియా, అక్టోబర్ 17, బక్సర్:** బీహార్‌లోని బక్సర్‌లో వారం తిరగక ముందే మరో రైలు ప్రమాదానికి గురైంది. సోమవారం రాత్రి బక్సర్ పట్టణంలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడ్సు రైలు దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి బక్సర్ మీదుగా ఫతుహాకు వెళ్తుండగా బక్సర్‌లోని డమరౌన్ స్టేషన్ వద్ద ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పట్టాలు తప్పిన కోచ్‌ను అక్కడి నుంచి తరలించి, రైల్వే లైన్‌ను సరిచేయడానికి సిబ్బంది కష్టపడుతున్నారు. కాగా, ఈ ప్రమాదానికి గల కారణాలను గురించి అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఈ నెల 11న బక్సర్ జిల్లా రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి 9.53 గంటలకు రఘునాథ్‌పూర్ సమీపంలో ఢిల్లీలోని ఆనంద్ విహార్ నుంచి అస్సాంలోని కామాఖ్య జంక్షన్‌కు వెళ్తున్న నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని 21 బోగీలు పట్టాలు తప్పాయి . ఈ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మృతి చెందారు. మరో 70 మంది గాయపడ్డారు.

## మణిపూర్ కేసులో చార్జిషీట్ దాఖలు చేసిన సిబిఐ




**టీ మీడియా, అక్టోబర్ 17, న్యూఢిల్లీ :** మణిపూర్ లైంగిక హింస కేసులో ఆరుగురు నిందితులపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. చట్టానికి విరుద్ధంగా ఒక చిన్నారిపై కూడా నివేదిక ఇచ్చింది. అస్సాం రాజధాని గువహటిలో ప్రత్యేక కోర్టులో చార్జిషీట్‌ను, నివేదికను సిబిఐ అందజేసింది. క్రిమినల్ కుట్ర, మారణాయుధాలతో అల్లర్లకు పాల్పడడం, మహిళలపై అత్యాచారం, సామూహిక అత్యాచారానికి పాల్పడడానికి సంబంధించి ఐపిసి నిబంధల కింద, ఎస్సి, ఎస్టి చట్ట నిబంధనల కింద సిబిఐ అభియోగాలు నమోదు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన ప్రస్తావన, కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌లను పరిగణనలోకి తీసుకుని సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. మే 4న ఈ ఘటన జరగగా, జూన్ 21న కేసు నమోదైంది. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లా ఫైనామ్ గ్రామంలోకి అత్యంత అధునాతన ఆయుధాలతో చొరబడ్డ దాదాపు వెయ్యి మంది మూక ఇళ్లను తగలబెట్టి, ఆస్తులను లూటీ చేసి, గ్రామస్తులపై దాడులు జరిపి, హత్యలు, అత్యాచారాలకు పాల్పడ్డారని చార్జిషీట్ పేర్కొంది.

## ఇంచార్జ్ ఎంపీడీవో గా ఎస్ డి. ఇమామ్ బాధ్యతలు స్వీకరణ



**టీ మీడియా, అక్టోబర్ 17, నడిగూడెం :** మండల పరిషత్ కార్యాలయంలో సూపరెంటెంట్ గా పనిచేస్తున్న ఎస్ డి ఇమామ్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఇంచార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు మంగళవారం పత్రికలకు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఎం ఎర్రయ్యను డి.ఆర్.డి.ఏ కార్యాలయమునకు డిప్యుటేషన్ పై పంపినట్లు తెలిపారు.

## నిందితునికి ఉరిశిక్ష వేయండి

### -మర్రి ప్రవళిక తల్లి విజయ



**టీ మీడియా, అక్టోబర్ 17,వరంగల్ :** తన బిడ్డ చావుకు కారణమైన నిందితునికి ఉరిశిక్ష వేయాలని మర్రి ప్రవళిక తల్లి విజయ డిమాండ్ చేసింది. మీ రాజకీయాల్లోకి తమ కుటుంబాన్ని లాగకండి.. మమ్మల్ని టార్చర్ పెట్టకండి అని ఆమె విజ్ఞప్తి చేశారు."రెండు సంవత్సరాల నుంచి తన బిడ్డను హైదరాబాద్‌లో చదివించుకుంటున్నానని విజయ తెలిపారు. నా కుమారుడు కూడా అక్కడే చదువుకుంటున్నాడు. ఎండల కాయ కష్టం చేసి పిల్లలను చదివిస్తున్నాం. మా పిల్లలకు ఆ కష్టం రాకూడదు అని అక్కడ పంపి చదివిపిస్తున్నాం. కానీ, వాడు మా పిల్లను వేధించాడు. వాడి టార్చర్ భరించలేక మా అమ్మాయి కనీసం మాతో కూడా చెప్పుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నా బిడ్డను చావుకు కారణమైన వాడిని శిక్షించాలి. వాడిని బయటకు రాకుండా చేయాలి. నా బిడ్డ కష్టం వేరే వాళ్లకు రాకూడదు. మీకు పార్టీల పరంగా ఏమైనా గొడవలు ఉంటే మీరు చూస్కోండి అంతే కానీ మా కుటుంబాన్ని అందులో లాగకండి. నా బిడ్డను చావుకు కారణమైన వాడిని మాత్రం బయటకు రానీయకండి.. వాడికి శిక్ష వేయండి" అని ప్రవళిక తల్లి విజయ డిమాండ్ చేసింది.

## చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



**టీ మీడియా, అక్టోబర్ 17, అమరావతి :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోరుతూ ఆయన లాయర్లు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ ప్రారంభం కాగానే తమకు సమయం కావాలని చంద్రబాబు తరపు లాయర్లు ఏపీ హైకోర్టును కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు ఈ నెల 19కి వాయిదా వేసింది. మరోవైపు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. చంద్రబాబు తరపు లాయర్ల పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది.



# సదా.. సిదాగా.. దాబాలో చాయ్

## - సిద్దిపేట లో చాయ్ తాగిన రోజులు గుర్తొచ్చి

**టీ మీడియా, అక్టోబర్ 17,సిద్దిపేట :** సభ అనంతరం హైదరాబాద్ వెళుతున్న సీఎం కెసిఆర్ ఒక్క సారి సిద్దిపేట దాబా వద్ద ఆగి చాయ్ త్రాగారు. సిద్దిపేట చాయ్ త్రాగిన రోజులు గుర్తు చేసుకున్నారు. ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకు అన్నట్టు, రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన సిద్దిపేట కు బిడ్డ నే అనే మాటకు సీఎం కేసీఆర్ సదా సీదా గా సిద్దిపేట దాబా లో చాయ్ త్రాగి అశ్చర్యం కలిగించారు. ముఖ్యమంత్రి హొదా లో తొలి సారి గా సాధారణ వ్యక్తి గా తన పురిటి గడ్డ పై ప్రేమను చాటి చెప్పారు.సిద్దిపేట కుటుంబంగ బావించే నాయకులు అనడానికి ఇదే గొప్ప నిదర్శనం



# ఆలోచింపజేస్తున్న బి.ఎస్.పి మేనిఫెస్టో

**టీ మీడియా, అక్టోబర్ 17, బెల్లంపల్లి :** తెలంగాణలో రాజకీయ హడావిడి జోరందుకుంది రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి ఈ నేపథ్యంలో బిఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో విజయం సాధించాలని కసరత్తు చేస్తుంది మంగళవారం విడుదలైన మేనిఫెస్టోలో విద్య ఉద్యోగం ఉపాధి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు అదేవిధంగా భూమిలేని పేద ప్రజలకు ఎకరా భూమి మహిళా కార్మికులకు ఉచిత వాషింగ్ మిషన్ 150 రోజుల ఉపాధి హామీ పని రోజులు డ్రైవింగ్ లైసెన్సులు మహిళల కోసం స్మార్ట్ ఫోన్లు జాబ్ కార్డ్స్ ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అంగన్వాడి ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత రైతు బీమా ఇలా బిఎస్పి మేనిఫెస్టో విడుదల చేశారు బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలకు దీటుగా ప్రజలను కాస్త ఆలోచనలు పడేవిధంగా మేనిఫెస్టోను రూపొందించడం వల్ల బీఎస్పీ పార్టీ విజయం ఖాయమని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.



# ఆర్థికంగా చేయూతగా నిలిచిన సిరి ఫౌండేషన్

**టీ మీడియా, అక్టోబర్ 17, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీలోని అమరవాది గ్రామానికి చెందిన మేధరి శాంతయ్య బోన్ ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం కావాలని సిరి ఫౌండేషన్ ని సంప్రదించగా దాతల ద్వారా సేకరించిన 5051రూపాయల నగదుని సిరి ఫౌండేషన్ అధ్యక్షుడు సరిగమలతిరుపతి, ఉపాధ్యక్షుడు కడగొండ సాయికుమార్ లు మంగళవారం శాంతయ్య ఇంటికి వెళ్ళి డబ్బులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురుచూసే ప్రతి ఒక్కరికీ సిరి ఫౌండేషన్ అండగా నిలుస్తుందన్నారు. అలాగే సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని శాంతయ్య కుటుంబానికి సిరి ఫౌండేషన్ ద్వారా డబ్బులు అందించిన ప్రతి ఒక్క దాతకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, శానగొండ రాజుకుమార్, మల్లేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సిఎంపై ఫిర్యాదు

**టీ మీడియా, అక్టోబర్ 17,ఎస్ఆర్ పురం (చిత్తూరు జిల్లా):** నారా భువనేశ్వరి, లోకేష్, చంద్రబాబు నాయుడులపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ టిడిపి, జనసేన నాయకులు చిత్తూరు జిల్లా ఎస్ఆర్పురం పోలీసు స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి డాక్టర్ థామస్, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి పొన్నా యుగంధర్ మాట్లాడుతూ.. నారా, నందమూరి కుటుంబ సభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యత కాదని హితవు పలికారు. ఎన్టిఆర్ బమ్మ పెట్టుకుని ఎన్నికల ప్రచారం చేస్తున్నారని అంటున్నారు.. మరి మీరు వైఎస్ఆర్ బమ్మ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఫిర్యాదు చేసిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, ఆరు మండలాల టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

# మహాలక్ష్మీ వధువులకు 10 గ్రాముల బంగారం

## -కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌బాబు





**టీ మీడియా, అక్టోబర్ 17,హైదరాబాద్ :** తెలంగాణాలో వచ్చే నెల నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ ఎన్నికల పోరులో గెలుపొందాలని ఒక పార్టీకి మించి మరొకపార్టీ పోటీపడుతున్నాయి. కర్ణాటకలో గెలుపొందిన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో గెలుపొందాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ఫార్ములానే తెలంగాణాలోనూ మహిళా ఓటర్లనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందించనుంది. గతంలో కెసిఆర్ వధువులకు ఉపయోగకరంగా 'కల్యాణ లక్ష్మీ' పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం పేరు మార్చి 'మహాలక్ష్మీ' స్కీంగా కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చేర్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ పథకం కింద వధువుకు 10 గ్రామలు బంగారం, అలాగే వధువు కుటుంబానికి లక్ష రూపాయల్ని అందజేసేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌బాబు మంగళవారం తెలిపారు. అయితే ఈ సిఫార్సు ఫైనల్ కాదని.. ఈ హామీ అమలుపై పిసిసి, ఏఐసిసి తీసుకున్న నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 'మహాలక్ష్మీ' పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500, రూ. 500లకే ఎల్‌పిజి సిలిండర్, మహిళలకు ఉచిత ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలనిచ్చింది.



# ఈ ప్రభుత్వానికి ఆ హక్కు ఎక్కడిది ? - నారా భువనేశ్వరి

**టీ మీడియా, అక్టోబర్ 17, రాజమండ్రి :** పార్టీ శ్రేణులు తనను కలవకూడదని చెప్పడానికి ఈ ప్రభుత్వానికి హక్కు ఎక్కడిది ? అని నారా భువనేశ్వరి మంగళవారం ట్వీట్ చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నప్పటి నుండి ఆయన భార్య భువనేశ్వరి రాజమండ్రిలోనే ఉంటూ నిరసనలు చేపడుతున్నారు. ఈ క్రమంలో... ఆయా ప్రాంతాల నుండి టిడిపి శ్రేణులు భువనేశ్వరి వద్దకు వెళుతూ సంఘీభావం తెలుపుతున్నారు. టిడిపి శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్న నేపథ్యంలో భువనేశ్వరి ఈరోజు ట్వీట్ చేశారు. చంద్రబాబుకు మద్దతుగా రాజమండ్రిలో ఉన్న తనను కలిసి మనోధైర్యాన్ని ఇవ్వడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘీభావ యాత్ర చేపడితే అందులో తప్పేముంది ? అని భువనేశ్వరి ప్రశ్నించారు. సంఘీభావం తెలిపేవారికి నోటీసులు ఇవ్వడాన్ని ఆమె తప్పుబట్టారు. '' చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావ యాత్ర చేపడితే తప్పేముంది. నాకు మనోధైర్యం కోసం పార్టీ శ్రేణులు యాత్ర చేపడితే తప్పేముంది. పార్టీ కార్యకర్తలు మా బిడ్డల్లాంటి వాళ్లు.. బాధలో ఉన్న అమ్మను కలిస్తే చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇస్తారా ? నన్ను కలవకూడదని చెప్పడానికి ఈ ప్రభుత్వానికి హక్కు ఎక్కడిది '' అని ప్రశ్నిస్తూ భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# సిసోడియా కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**టీ మీడియా, అక్టోబర్ 17, న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత మనీశ్ సిసోడియా విషయంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో వాదనలు వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేసింది. సిసోడియాను ఎల్లకాలం జైలులోనే ఉంచలేరని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ కేసులో వాదనలు ప్రారంభించాలని సూచించింది. సిసోడియా అరెస్టుకు ముందు గవర్నర్ ముందస్తు అనుమతి తీసుకున్నారా? అంటూ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టి ల ధర్మాసనం ఈడీ, సీబీఐ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. దీనికి అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్ వీ రాజు స్పందిస్తూ.. లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి తీసుకున్నాకే అరెస్టు చేసినట్లు తెలిపారు. ఉపముఖ్యమంత్రితో పాటు 18 శాఖల బాధ్యతలు చూసిన నేత లంచం తీసుకోవడం తీవ్రమైన విషయమని, సిసోడియాకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.